అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు జగన్మోహన్‌రాజు శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా ఒంటిమిట్ట చెరువుకు గురువారం నీటిని విడుదల చేశారు. పైపులైన్‌లో పైపులకు లీకులు ఉండడంతో గత కొంత కాలం నుంచి చెరువకు నీరు విడుదల చేయలేదు. జగన్మోహన్ రాజు కృషితో పైపులను మరమ్మతులు చేయించి, అవసరమైన చోట కొత్త ఇనుప పైపులు వేయించి చెరువుకు నీటిని విడుదల చేశారు. - ప్రజాశక్తి-ఒంటిమిట్ట

'రాజోలి' పెంపుపై నిర్లక్ష్యం వీడేనా!

వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపైనే ఆశలు

కెపి ఉల్లి, పసుపు శాశ్వత కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

అభివృద్ధికి ఆమడ దూరంలో మున్సిపాలిటీ

ప్రధాన సమస్యలపై ముఖ్యమంత్రి స్పందించేనా!

మైదుకూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పరిధిలో ఉన్న ప్రజలు అధికంగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఈ ప్రాంత వ్యవసాయానికి జీవనాధారమైన కెసి కెనాల్, బ్రహ్మసాగర్లకు నీటి వాటాకు ప్రతి ఏడాది రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ సమస్య పరిష్కారానికి గత ప్రభుత్వాలు పునాదులు వేసిన అది ఆచరణలో అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఎన్నికలకు ముందు ప్రస్తుత అధికార ప్రభుత్వం కూడా రాజోలి ఆనకట్ట, బ్రహ్మసాగర్ స్థిరీకరణ చేపట్టి తీరుతామని హామీ ఇచ్చింది. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం మైదుకూరుకు రానున్నారు. ఈ నేపథ్యంలో ప్రజాశక్తి నియోజకవర్గ సమస్యలపై ప్రత్యేక కథనం...

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

చిరకాల స్వప్నం రాజోలి ఆనకట్ట...

రాజోలి ఆనకట్ట పెంపు ప్రాజెక్ట్‌పై నిర్లక్ష్యం కొనసాగుతుంది. ఏళ్ళు గడుస్తున్న నిర్మాణం ముందుకు సాగడం లేదు. జిల్లాలోని లక్షలాది మంది రైతుల గుండె సవ్వడి ప్రవాహమే కెసి కెనాల్, ఈ ప్రాంత రైతుల కుటుంబాలకు బతుకు తెరువు కెసి కెనాల్ రైతుల పాలిట కల్పతరువు. జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా సాగునీరు అందిస్తున్న ఒక పెద్ద ప్రాజెక్టు. రాజోలి ఆనకట్ట, కెసి కాలువ ద్వారా జిల్లాలోని రాజుపాలెం, దువ్వూరు, ప్రొద్దుటూరు, చాపాడు, మైదుకూరు, ఖాజీపేట, వల్లూరు, చెన్నూరు, కడప మండలాల్లో 92 వేల ఎకరాలలో సాగు భూమి ఉంది. ప్రస్తుతం వరి, పసుపు, వేరుశనగ, పొద్దుతిరుగుడు, మినుము ఇతర పంటలను దేశానికి ఎగుమతి చేసే దిశగా కెసి కెనాల్ ప్రాంత రైతులు ఉన్నారు. కెసి కెనాల్‌కు ప్రతి సంవత్సరం నీరు వస్తుందా లేదా అని సందిగ్ధంలో రైతులు ఉంటున్నారు. రాజోలి ఆనకట్టను 2.95 టిఎంసిల సామర్థ్యంతో సుమారుగా రూ.800 కోట్లకుపైగా నిధులు వెచ్చించి నిర్మించే ప్రాజెక్టు పెండింగ్‌లో ఉండిపోయింది. వేసవిలోనైనా రాజోలి ఆనకట్ట సామర్థ్యం పెంపు పనులు ప్రారంభిస్తారా లేదా అన్న సందిగ్ధాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీరు నిల్వ చేసే సామర్థ్యం లేకపోవడంతో కుందూ వరద నీరు పెన్నా గుండా సోమశిల ప్రాజెక్టులోకి ప్రతి ఏడాది లక్షల క్యూసెక్కుల నీరు తరలివెళ్తుంది. అధికారుల నివేదిక ప్రకారం ప్రతి ఏడాదీ 50 నుంచి 70 టిఎంసిల నీరు సోమశిలకు చేరుతుంది. రాజోలు ఆనకట్ట పెంపుదల చేస్తే ఈ నీటిని నిల్వ ఉంచి కెసి కెనాల్‌కు మళ్లించడం ద్వారా రైతులు పంటలు పండించుకునే అవకాశం ఉంటుంది. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి వచ్చే నీరు ఆలస్యమైనప్పటికీ సకాలంలో పంటలకు సాగునీరు ఇచ్చే అవకాశం ఏర్పడుతుంది. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కొన్ని సందర్భాలలో చర్చించడం తప్ప ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటనలు విడుదల కాలేదు.

ఆయకట్టు స్థిరీకరణ

మైదుకూరు మండలంలో 30 నుండి 40 శాతం చెరువులు, తెలుగుగంగ ప్రాజెక్టు ఆయకట్టు, పిల్లకాలవలు, అన్యాక్రాంతమైన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. నియోజకవర్గంలోని రైతులు, ప్రజలు సాగు, తాగు నీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గత ముఖ్యమంత్రులు ఎన్‌టి రామారావు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మైదుకూరు నియోజకవర్గ రైతులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా దువ్వూరు మండలం చల్లబసాయిపల్లె గ్రామ ప్రాంతంలో ఎస్ఆర్-1, మైదుకూరు మండలం గంజికుంట ప్రాంతంలో 2, బ్రహ్మంగారిమఠం పరిధిలో ఉన్న బ్రహ్మసాగర్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారు. నియోజకవర్గంలోని 4 మండలాల రైతులకు ఉపయోగ పడే విధంగా పంట పిల్ల కాలువలను తవ్వితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది.

అధ్వానంగా ఉన్న డ్రెయినేజీ

పసుపు పంట

వ్యవసాయ పరిశ్రమల కోసం ఎదురుచూపు

మైదుకూరులో నాఫెడ్ సంస్థకు భూమి కేటాయింపు, వనిపెంట రెవెన్యూ గ్రామ పరిధిలో ఉల్లి పరిశోధన కేంద్రం (ఎన్‌హెచ్‌ఆర్‌డిఎఫ్)కు భూమి కేటాయింపు విషయం గురించి గతంలో పలుధపాలు రైతులు వినతి పత్రాలు అందజేశారు. రాయలసీమకు విదేశీ మారక ద్రవ్యం తీసుకువచ్చే అతి పెద్ద పంట కెపి ఉల్లి. వీటిని విదేశాలకు ఎగుమతి చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధిస్తుండటంతో అమ్మకానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. స్థానికంగా అమ్మకం చేయాలంటే దళారులు నిర్ణయించినదే ధర. మైదుకూరు కేంద్రంగా జిల్లాలోని దువ్వూరు, బి.మఠం మండలాలతో పాటు కర్నూలు జిల్లాలో సాగయ్యే ఉల్లికి శాశ్వత కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. కొంతకాలం నుంచి పసుపు సాగుకు రైతులు అనాశక్తి చూపుతున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సిపిసిపి వారు పసుపు పంటకు కనీస మద్దతు, గిట్టుబాటు ధర నిర్ణయించడం లేదు. జిల్లాలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీలో పసుపు పంటకు మార్కెట్ సౌకర్యం ఉంది. మన రాష్ట్రంలో మన జిల్లాతో పాటు దుగ్గిరాల మార్కెట్ యార్డులో నిర్వహిస్తారు. ధరల నిర్ణయం పూర్తిగా వ్యాపారస్తులదే. పసుపు గ్రేడింగ్ అధికారులు మాత్రం నామమాత్రంగా అందుబాటులో ఉంటున్నారు. సరైన గిట్టుబాటు ధరలు వచ్చేంతవరకు నిల్వ ఉంచుకునేందుకు నిల్వ సౌకర్యం అందుబాటులో లేదు. కూరగాయల సాగును అధికంగా రైతులు చేపడుతున్నారు వీటి అమ్మకాల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శీతల గిడ్డంగులను ఏర్పాటు చేస్తే పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర వచ్చినప్పుడు అమ్ముకునే వెసులుబాటు ఉంటుంది.

వెంటాడుతున్న డ్రెయినేజీ, సిమెంట్ రోడ్ల సమస్య

నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో డ్రెయినేజీ, సిమెంట్ రోడ్ల సమస్య వెంటాడుతుంది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలలో సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేయడంలో కొంతవరకు సఫలమైంది. ముఖ్యంగా మున్సిపాల్టీ ఏర్పడినప్పటి నుంచి డ్రెయినేజీ సమస్య అధికంగా కనిపిస్తుంది. పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలం అవుతున్నారు. మైదుకూరు చెరువుకు సంబంధించిన కాలువ పూర్తిగా ఆక్రమణకు గురైంది. దీంతో మోస్తరు పడితే నీరు రోడ్డు పైకి చేరుతుంది. 24 వార్డులలో ఎక్కడ చూసినా సిమెంటు రోడ్లు వేయడంలో నిర్లక్ష్యం కనిపిస్తుంది. పట్టణంలో బద్వేల్ రోడ్డు, కడప రోడ్డు తక్కువ కాలంలో అభివృద్ధి చెందుతూ ఎక్కువ గృహాలు నిర్మిస్తున్నారు. అయినప్పటికీ ఈ కాలనీలను అభివృద్ధి పరచడంలో మాత్రం పాలకులు అధికారులు వెనుకంజలో ఉన్నారు.

పాడి పరిశ్రమకు ప్రోత్సాహం కరువు

మైదుకూరు నియోజకవర్గంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే పాల సేకరణ కేంద్రాలు కరువయ్యాయి. ప్రయివేట్ పాల కేంద్రాల నుంచి రైతులకు ఎలాంటి లబ్ధి అందడం లేదు. పాడి రైతులకు ఖర్చులు పెరగడంతో ప్రభుత్వం పల్లెల్లో పాల ఉత్పత్తి ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. రాష్ట్రంలోనే పాల ఉత్పత్తిలో పేరుగాంచిన చాపాడు మండలం ప్రస్తుతం పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుముఖం పట్టింది. గతంలో పాడి పశువులను కొనుగోలు నిర్వహణకు ఆర్థిక సహాయం కూడా ప్రభుత్వాలు అందించేది. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాడి పరిశ్రమ కు ఎలాంటి ఆదరణ కనిపించడం లేదు. పాడి రైతుల కంటే పాల సేకరణ చేసే వారికే లాభాలు అధికంగా ఉన్నాయి. నియోజకవర్గ పరిధిలో ఒక రోజుకు లక్ష లీటర్ల వరకు పాల సేకరిస్తున్నారు. పశువుల దాన, గడ్డి రేట్లు విపరీతంగా పెరగడంతో పశువుల పోషణ భారం అధికమై, పాడి రైతుల సంఖ్య రోజురోజుకు తగ్గుముఖం పడుతుంది. నియోజకవర్గంలో ఈ ప్రధాన సమస్యలతో పాటు రోడ్లు, ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు , పశు వైద్యం మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

ఆర్‌టిసిలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - కడప అర్బన్

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని డిటిసి చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఆర్‌టిసి డిపో కార్యాలయంలో రోడ్డు భద్రత మాసోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడమే కారణమని తెలిపారు. ఏడాదికి దేశవ్యాప్తంగా 1.75 లక్షల మంది రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారని, 5 లక్షల మంది వికలాంగులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువ ప్రమాదాలు 25 సంవత్సరాల లోపు వయసు ఉన్న వారికే సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని మానవతా దృక్పథంతో 108 వాహనంలో ఆసుపత్రిలో చేర్పించడం పౌరుడి బాధ్యత అన్నారు. డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికి కంటి చూపు ఎంతో ముఖ్యమని తెలిపారు. సంస్థను కాపాడుకోవాలంటే సమిష్టిగా పనిచేయాలని చెప్పారు. లేనిపక్షంలో హెయిర్ బస్సుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాయచోటి ఘాట్‌లో ప్రమాదాల నివారణకు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, కేంద్ర మత్రి నితిన్ గడ్కారీ టర్నల్ వేసే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. 25 సంవత్సరాల పాటు ప్రమాదమే చేయకుండా ఆర్‌టిసి బస్సు నడిపిన డ్రైవర్లను అభినందించారు. ఆర్ ఎం గోపాల్ మాట్లాడుతూ భద్రతా మాసోత్సవాలను ఫిబ్ర వరి 15 వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డిపో మేనేజర్ డిల్లేశ్వరరావు మాట్లాడుతూ సెల్ఫోన్ నడుపుతూ బస్సు నడపవద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ కన్యాకుమారి, డ్రైవర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిటిసి చంద్రశేఖర్

సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలి

ప్రజాశక్తి - బద్వేలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న అదనపు విద్యుత్ ఛార్జీలు, ట్రూఅప్ సర్దుబాటు ఛార్జీలను రద్దు చేయాలని, అలాగే స్మార్ట్ మీటర్లను పెట్టొద్దని ఆదానితో చేసుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం బద్వేల్ పట్టణంలోని డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎ.కె. మస్తాన్ షరీఫ్, ఎస్.కె. ఆదిల్ లతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాట ఇచ్చి తప్పిందని, ఎన్నికలకు ముందు ఒక మాట ఇప్పుడు ఒక మాట చెబుతుందని, ఆరోజు విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామని చెప్పి, ఈ ఏడు నెలలోనే ట్రూ ఆఫ్, సర్వీస్ ఛార్జీల పేరుతో రూ. 16 వేల కోట్ల భారం ప్రజలపై మోపిందని, దాదాపు ఈ కొద్దీ నెలలోనే గృహ వినియోగదారుల పైన రెట్టింపు భారం పడిందని చెప్పారు. ఇప్పుడు అది చాలక 2024- 2025. సంవత్సర కాలానికి ప్రభుత్వం రూ. 5 ,900 కోట్ల లోటు చూపిస్తుందని, ఈ లోటునూ రాబోయే రోజుల్లో గృహ వినియోగదారుల ద్వారా పూడ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహం చేస్తోందని చెప్పారు. ప్రజలపై భారాలను మోపితే డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను, దళిత సంఘాలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

దళిత కాలనీల్లో శ్మశానాలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - గోపవరం : బద్వేల్ మండలంలోని దళిత కాలనీల్లో శ్మశానాలు ఏర్పాటు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళిత కాలనీ సమస్యలపై బద్వేల్ మండలంలో అబ్బుసాయ పేట, బయనపల్లె, రాజుపాలెం, గొడుగునూరు, ఉత్పత్తి వారి పల్లె, కోర సముద్రం, కొత్తచెరువు, బాలాయపల్లె, వనంపుల, త్రివేంగలాపురం, ఎత్తిరాజుపల్లె, నక్కలగండి, సి బోయిన్పల్లి దళిత గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా గ్రామాలలో శ్మశానాలు లేకపోవంతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. శ్మశాన స్థలాలను కూడా భూ కబ్జాలను ఆక్రమించుకుంటున్నారని వాపోయారు. ప్రభుత్వం చర్యలు తీసుకుని శ్మశానాలు ఏర్పాటు చేయాలని కోరారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ఏర్పాట్లపై అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

ప్రజాశక్తి-చాపాడు (మైదుకూరు)/కడప

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 18వ తేదీన జిల్లా పర్యటన సందర్భంగా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు, జెసి అదితి సింగ్, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డితో కూడిన బృందం గురువారం పరిశీలించింది. ముందుగా మైదుకూరు కోర్టు సమీపంలోని హెలీప్యాడ్‌తోపాటు ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను పరిశీలించింది. మైదుకూరు ఆర్టీసీ బస్సు స్టేషన్ పరిసరాలు, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించి ముఖ్యమంత్రి సభ ఏర్పాటుకు అవసరమైన అనుకులతలను పరిశీలించింది. జిల్లాలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ అమలు తీరు పర్యవేక్షణలో భాగంగా ముఖ్యమంత్రి పర్యటించనున్న మైదుకూరు పట్టణ ప్రాంతంలోని పలు ప్రాంతాల్లో నివాసాలను, పరిశుధ్య ఏర్పాట్లను కలెక్టర్, ఎస్‌పిలు పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాల్లో పాల్గొనే అధికారులంతా బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పారిశుధ్య పనులు పక్కాగా ఉండాలని, తాగునీటి కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కడప ఎయిర్‌పోర్టు, మైదుకూరు హెలిప్యాడ్, షెడ్యూలు ప్రకారం ఏర్పాటు చేసిన కార్యక్రమాల వద్ద ప్రో టోకాల్ మేరకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో బద్వేలు, కడప ఆర్‌డిఒలు చంద్రమోహన్, జాన్ ఇర్విన్, డిఎఒ రాజ్యలక్ష్మి, డిఆర్‌డిఎ పీడీ ఆనంద్ నాయక్, మున్సిపల్, ఎపిఎంఎస్ఐడిసి, విద్యుత్, ఆర్అండ్‌బి, పిఆర్ శాఖల ఇంజినీర్లు, రెవెన్యూ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

సిఎం పర్యటనను విజయవంతం చేయండి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైదుకూరు పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ శ్రీధర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ స్ హాలులో ముందస్తు ఏర్పాట్లపై జెసి అదితి సింగ్, డిఆర్ఒ విశ్వేశ్వర నాయుడులతో కలిసి జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించామన్నారు. పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్ధంగా గట్టి ఏర్పాట్లు చేయాలని విధులను కేటాయించిన అధికారులను ఆదేశించారు. సమావేశంలో జడ్‌పి సిఇఒ ఓబులమ్మ, కడప, జమ్మలమడుగు, బద్వేలు ఆర్‌డిఒలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్‌రెడ్డి, ఇన్‌ఛార్జి సిపిఒ హజరతయ్య, డిఎంహెచ్ఒ డాక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

ప్రమాద బాధితులకు సాయం చేద్దాం

- కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

ప్రజాశక్తి - కడప : ప్రమాదంలో గాయపడిన బాధితులకు సహాయం అందించి ప్రాణాలు కాపాడుదామని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో 36వ జాతీయ రవాణా భద్రత మాసోత్సవాలు-2025 పురస్కరించుకొని 'దారి భద్రత ప్రచారం' కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 36వ జాతీయ రవాణా భద్రత మాసోత్సవాలు-2025లో భాగంగా ఈనెల 16 నుండి ఫిబ్రవరి 15 వరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన గంట (గోల్డెన్ అవర్) లోపు బాధితులకు సరైన వైద్య చికిత్స అందించితే ప్రాణాలు కాపాడవచ్చునన్నారు. గుడ్ సమ రిటన్ రహదారి ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు నిస్వార్థంగా, స్వచ్ఛందంగా సహాయం అందించి, దగ్గరలోని హాస్పిటల్ కు చేర్చాలన్నారు. గుడ్ సమరిటన్ చేసిన వారికి రూ.5 వేలు వరకు నగదు బహుమతి, ప్రశంసా పత్రం అందజేస్తారని చెప్పారు. సీట్ బెల్ట్ ధరించాలని, భద్రంగా గమ్యం చేరాలని అన్నారు. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణించరాదన్నారు. మితిమీరిన వేగం ప్రమాదాలకు మూలం మని, భద్రతే మన జీవితానికి నేస్తం, అది లేకుంటే జీవితం అస్తవ్యస్తం అవుతుందని చెప్పారు. సమావేశంలో జెసి అదితి సింగ్, డిఆర్ఒ విశ్వేశ్వర నాయుడు, జడ్‌పి సిఇఒ ఓబులమ్మ, కడప, జమ్మలమడుగు, బద్వేలు ఆర్‌డిఒలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, ఇన్‌ఛార్జి సిపిఒ హజ్రతయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పెద్దదర్గాలో అన్వేష్‌రెడ్డి ప్రార్థనలు

ప్రజాశక్తి - కడప

పెద్దదర్గాలో ప్రార్థనలు చేస్తున్న అన్వేష్‌రెడ్డి

అమీన్ పీర్ దర్గాను తెలంగాణ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి గురువారం దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా నిర్వాహకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. దర్గా విశిష్టతను తెలియజేశరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రాచుర్యం కల్గిన ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పెద్ద దర్గాను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. దర్గా ఆధ్యాత్మికత సంతరించుకుందన్నారు.

వైసిపి నగర అధ్యక్షులు అంజాద్‌బాషాకు సన్మానం

ప్రజాశక్తి-కడప అర్బన్:వైసిపి నగర అధ్యక్షులు ఎన్నికైన మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషను గురువారం సౌత్ జోన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్, నార్త్ జోన్ అధ్యక్షులు బి.హెచ్. ఇలియాస్, జిల్లా అధికార ప్రతినిధి జయచంద్రారెడ్డి, కార్పొరేటర్లు మొహమ్మద్ షఫి, అజ్మతుల్లా ఖాన్, నాయకులు పెద్దిరెడ్డి రఘునాథ్ రెడ్డి,సుభాన్, రమేష్, మాస్టర్ అహ్మద్ పాల్గొన్నారు.

ఘనంగా గంధోత్సవం

ప్రజాశక్తి - కడప అర్బన్ : నగరంలోని రవీంద్ర నగర్‌లో ఘనంగా ఆస్థాన ఏ హజరత్ సయ్యద్ షా సర్మద్ ఖాదరి గంధం మహోత్సవం నిర్వహించారు. దర్గా పీఠాధిపతి సయ్యద్ యూసుఫ్ షా ఖాదరి వారి గంధం మహోత్సవం ఏర్పాటు చేశారు. దర్గా ఆవరణంలో గంధం ఊరేగింపు, ఫకీర్ల విన్యాసం, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చాదర్‌ను సమర్పించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్. అమీర్ బాబు చాదర్ సమర్పించారు.

వైసిపి నార్త్ జోన్ అధ్యక్షులుగా ఇలియాస్

ప్రజాశక్తి - కడప

అంజాద్‌బాషాను సన్మానిస్తున్న ఇలియాస్

వైసిపి కడప నార్త్‌జోన్ అధ్యక్షులుగా బి.హెచ్. ఇలియాస్ నియమితులయ్యారు. గురువారం ఆయన మాజీ ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌బాషాను మర్యా దపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పజెప్పి నందుకు పార్టీ అభివృద్ధికి బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఇలియాస్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జమాల్ వలి, కార్పొరేటర్లు మహమ్మద్ షఫీ,అజ్మతుల్లా ఖాన్, జిలాన్, ఎన్ఆ ర్ఐ నాయకులు ఆన్సర్,గయాజ్, అన్వర్, ఫారూఖ్, మాస్టర్ అహ్మద్ పాల్గొన్నారు.

పుత్తా పుల్లారెడ్డికి భూతపురి స్మారక పురస్కారం

ప్రజాశక్తి - కడప అర్బన్ : ప్రసిద్ధ సాహితీవేత్త 'భారత భారతి' పుత్తా పుల్లారెడ్డి 'మహాకవి' 'శతావధాని' డాక్టర్ భూతపురి సుబ్రహ్మణ్య శర్మ 23వ స్మారక సాహిత్య పురస్కారానికి ఎంపికయ్యారని డాక్టర్ భూతపురి సుబ్రహ్మణ్య శర్మ మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ భూతపురి శివరామ సురేంద్ర శర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ భూతపురి సుబ్రహ్మణ్య శర్మ మెమోరియల్ ట్రస్ట్, అల్లసాని పెద్దన సాహితీ పీఠం సంయుక్త ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16, ఉదయం 10 గంటలకు కడపలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో నిర్వహించే భూతపురి 88వ జయంతి మహోత్సవంలో ఈ పురస్కారం అందజేయనున్నట్లు తెలిపారు.

ఫాతిమా కళాశాలలో ఉద్యోగ అవకాశాలు

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఫాతిమా మెడికల్ కళాశాలలో ఉద్యోగాల కల్పన కోసం ఈ నెల 18న జాబు మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జిల్లా ఉపాధి కార్యాలయంలో మేళా ఉంటుందని పేర్కొన్నారు. 18 నుంచి 40 సంవత్సరాలలోపు వయసు ఉన్నవారు అర్హులని తెలిపారు. సంబంధిత సర్టిఫికెట్లతో హాజరుకావాలని పేర్కొన్నారు.

టెండర్ల నిర్వహణ సందర్భంగా గుమ్మిగూడిన అనుచరులు

ఇసుక టెండర్లలో బాహాబాహీ

- టిడిపి ప్రజాప్రతినిధుల అనుచరుల హల్‌చల్
- గండికొవ్వూరు, గుండ్లామూల రీచ్‌లకు టెండర్లు
- టెండరు గది మూసివేతకు యత్నం
- పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వ్యవహారం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలోని ఇసుకరీచ్‌ల టెండర్ల దాఖలు వ్యవహారంలో అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధుల అనుచరుల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. గురువారం జిల్లా గనులశాఖ అధికార యంత్రాంగం కోర్టు పరిధిలో ఉన్న పులివెందుల నియోజకవర్గ పరిధిలోని చక్రాయపేట మండలంలోని గండికొవ్వూరు, రాజంపేట నియోజకవర్గ సిద్ధవటం మండల పరిధిలోని గుండ్లామూల ఇసుక రీచ్‌లకు ఆఫ్‌లైన్‌లో టెండర్లు పిలిచింది. ఇసుక రీచ్‌ల టెండర్లలో పాల్గొనేందుకు పులివెందులకు చెందిన ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్సీ అనుచరులు, సిద్ధవటం మండల పరిధిలోని గుండ్లామూల ఇసుక రీచ్ టెండరు దాఖలు చేయడానికి కడప, కమలాపురం ఎమ్మెల్యేల అనుచరుల పేరుతో పలువురు టెండర్లు దాఖలుకు హాజరయ్యారు. చక్రాయపేట మండలం గండికొవ్వూరు రీచ్‌కు టెండరు దాఖలు చేయడంలో మాజీ ఎమ్మెల్సీ బి.టెక్ రవి అనుచరులు పెద్దఎత్తున టెండర్లు గదిని ఆక్రమించుకుని మూత వేయడానికి ప్రయత్నం చేశారు. సిద్ధవటం మండలానికి చెందిన గుండ్లామూల ఇసుక రీచ్ టెండరు దాఖలు చేయడానికి సైతం కడప, కమలాపురం నియోజకవర్గ ప్రజాప్రతినిధుల, సిద్ధవటం మండలానికి చెందిన జనసేన నాయకులు, ఆయన అనుచరులు పెద్దఎత్తున హాజరు కావడంతో గందరగోళ వాతావరణం ఏర్పడింది. ఇసుకరీచ్‌ల టెండర్ల దాఖలు వ్యవహారం దాదాపుగా స్తంభించింది. మధ్యాహ్నానంతరం పోలీసులు రంగప్రవేశం చేయడంతో వ్యవహారం కొలిక్కి వచ్చింది. పోలీసుల జోక్యం చేసుకోవడంతో టెండర్లు దాఖలుదారులను మినహా మిగిలిన అనుచరులను చెదరగొట్టడం, గనుల శాఖలోనికి అనుమతించకపోవడంతో టెండర్ల వ్యవహారం ప్రశాంతంగా నిర్వహించడం జిల్లా అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. గండి కొవ్వూరు ఇసుక రీచ్‌కు 2, గుండ్లామూల ఇసుక రీచ్‌కు 14 టెండర్లు దాఖలు కావడం గమనార్హం. కలెక్టర్ ఆదేశాల ప్రకారం తదుపరి షెడ్యూలు ప్రకారం వెళ్తామని గనులశాఖ డిడి పేర్కొనడం గమనార్హం.

మోడీ పాలన విధ్వంసకరం : కాంగ్రెస్

ప్రజాశక్తి - కడప

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రధాని నరేంద్ర మోడీ విధ్వంసకర పరిపాలన చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ విమర్శించారు. కడప నగరంలోని 31వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ మయాన రహమతుల్లా ఖాన్ ఆధ్వర్యంలో గురు వారం 'జై బాపూజీ జై భీమ్ జై సం విధాన్' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం మత ప్రాతిపదికన భారతదేశ సమాజాన్ని చీల్చి అధికార పబ్బం గడుపుతున్నారని వాపోయారు. ఇటీవల పార్లమెంటులో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా బి.ఆర్ .అంబేద్కర్ పై చేసిన అమానుష కరమైన వ్యాఖ్యలు దీనికి నిదర్శనం అన్నారు కడప నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ ఇప్పటికే బిజెపి పరిపాలనలో దేశం వెనుకబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు చైతన్య వంతులై బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక రెండో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్ రహమతుల్లా ఖాన్, సీనియర్ నాయకులు వెంక టేష్, సిరాజుద్దీన్ నాయకులు హమీద్, రఫీ ఖాన్, జాకీర్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు ప్రమాద బీమా ఆసరా

ప్రజాశక్తి-అట్లూరు

టిడిపి సభ్యత్వం పొందిన కార్యకర్తలకు ప్రమాద బీమా ఆసరాగా ఉంటుందని, అప్పట్లో కీ.శే. ఎన్‌టి రామారావు ప్రారంబించారని, బద్వేల్ నియోజకవర్గ నాయకులు మంచూరు సూర్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద బీమా, ఇతర ప్రయోజనాలు ఆసరాగా ఉంటాయని చెప్పారు. సభ్యత్వం కార్డు ఉన్న వ్యక్తి మృతిచెందిన రోజే అంత్యక్రియలకు రూ. 10 వేలు ఇస్తారని పేర్కొన్నారు. దీంతోపాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుందని తెలిపారు. ప్రతి రెండేళ్లకు ఓసారి టిడిపి సభ్యత్వం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పార్టీ సభ్యులకు ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే భీమా సౌకర్యం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రమాదం జరిగిన 15 రోజుల్లోపు 7306299999 కు కాల్ చేసి తెలియజేయాలన్నారు. 30 రోజుల్లోగా డాక్యుమెంట్లను, నామినీ వివరాలు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలోఅందజేయాలన్నారు.

రోడ్డు భద్రత పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డిఎస్‌పి, ఎంవిఐ

వాహనచోదకులు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వాహనాలు నడిపేవారు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని పులివెందుల డిఎస్‌పి మురళీ నాయక్ సూచించారు. స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో గురువారం జాతీయ రహదారి భద్రత వారోత్సవాల పోస్టర్లను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ మద్యం సేవించి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలను నడపకూడదన్నారు. అతివేగం, రాష్ డ్రైవింగ్ ప్రమాదకరమని పేర్కొన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. నిబంధనలు ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంవిఐ వెంకట ప్రసాద్, ఆర్‌టిసి డిఎం రమాకృష్ణ, పట్టణ సిఐ నరసింహులు, ట్రాఫిక్ సిఐ హాజీవలి పాల్గొన్నారు.

జంప్‌రోప్‌లో రాణించిన రామిరెడ్డి ప్రసన్న

- ఆర్థిక చేయూతనిస్తే మరింత ప్రతిభ

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలోని ముత్తుకూరు గ్రామ రైతు కుటుంబానికి చెందిన రామిరెడ్డి ప్రసన్న జంప్‌రోప్‌లో ప్రతిభ చూపి అందరి ప్రశంసలు పొందింది. రామిరెడ్డి చంద్రశేఖరరెడ్డి, రామలక్ష్మమ్మ కుమార్తె రామిరెడ్డి ప్రసన్న విద్యార్థి దశ నుండి క్రీడల పట్ల ఆసక్తి కనబరిచేది. ప్రసన్న క్రీడా ప్రతిభను గుర్తించిన సింహాద్రిపురం మండలం కసనూరు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసన్నను ప్రోత్సహించారు. క్రీడల్లో రాణించేలా తీర్చిదిద్దారు. అప్పటి నుంచి జంప్‌రోప్‌లో ప్రతిభ కనబరుస్తూ జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు గుర్తింపు పొందింది. పలుసార్లు జరిగిన పోటీల్లో విజయం సాధిస్తూ వస్తోంది. అయితే విద్యార్థి ప్రసన్నకు ప్రోత్సాహం లేకపోవడంతోపాటు ఆర్థికంగా వెనుకబడి ఉంది. ఇది ఆమె మరింత క్రీడల్లో రాణించేందుకు ఇబ్బందికరంగా మారింది. ఆర్థికంగా ప్రోత్సహిస్తే ప్రసన్న మరిన్ని దేశానికి బహుమతులు తెచ్చే అవకాశం ఉంది. పేద రైతు కుటుంబం కావడంతోనే ప్రోత్సాహం చాలా తక్కువగా ఉందని.. ఎవ రైనా దాతలు ప్రోత్సహిస్తే దేశానికి కూడా మంచి పేరు తెస్తుందని పలువురు క్రీడాకారులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల నేపాల్‌లో జరిగిన ప్రపంచ స్థాయి ఆటగాళ్లతో పోటీపడి తన సత్తా చాటి మొదటి స్థానంలో గోల్డ్ మెడల్ సాధించింది. ఆమె మరింత రాణించాలంటే ఆర్థికపరమైన ప్రోత్సాహం కల్పించాలని, దాతలు ఇలాంటి క్రీడాకారులకు చేయూత ఇవ్వాలని కోరుతున్నారు.

కోగటం రామసుబ్బమ్మ నేత్రదానం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్



మండలంలోని నల్లపురెడ్డిపల్లె గ్రామానికి చెందిన కోగటం రామసుబ్బమ్మ (57) మృతి చెందడంతో ఆమె నేత్రదానానికి మేనల్లుడు చంద్ర మోహన్‌రెడ్డి, కూతురు రామతులసి, మనవళ్లు ప్రేమ్‌చరణ్ రెడ్డి, ప్రణీత్‌కుమార్ రెడ్డి అంగీకరించారు. ఈ విషయాన్ని జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజాకు సమా చారమిచ్చారు. చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డిష్ వెంకటరెడ్డి ఆధ్వ ర్యంలో టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతురాలి నివాసం వద్దకు వెళ్లి ఆమె కార్ని యాలను సేకరించి హైదరాబాద్ డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజా మాట్లాడుతూ బంధువులు, సన్నిహితులు మరణిస్తే నేత్రదానం చేయదలిస్తే 99666 09364, 70932 04537కు సమాచారం ఇవ్వాలన్నారు. రామసుబ్బమ్మ నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులను గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

అవినీతి ఆరోపణలపై డిఎల్‌పిఒ విచారణ

ప్రజాశక్తి - వేంపల్లె

రికార్డులను పరిశీలిస్తున్న డిఎల్‌పిఒ కమిటీ సభ్యులు

వేంపల్లి గ్రామ పంచాయతీలో వచ్చిన అవినీతి ఆరోపణలపై ఆరుగురి కమిటీ సభ్యులతో విచారణ చేపట్టారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో జమ్మలమడుగు డిఎల్‌పిఒ తిమ్మక్క ఆధ్వర్యంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఒ మాట్లాడుతూ 2023 నుంచి 2025 సంవత్సరం ఇప్పటి వరకు గ్రామపంచాయతీలో పంచాయతీ ఇఒ వెంకట సుబ్బారెడ్డి అవినీతికి పాల్పడ్డారని ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. దీనిపై డిపిఒ రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు ఇఒపిఆర్‌డిలు రామచంద్రారెడ్డి, షాకీర్ అలీఖాన్, శివారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు బషీర్, శ్రీనివాసులు, మాధవరెడ్డితో కమిటీ వేశారు. అందుకు సంబంధించిన 15వ ఫైనాన్స్, ఇంటి పన్ను, నీటి పన్ను, జనరల్ ఫండ్, టాక్స్, నాన్ టాక్స్ వసూళ్ల రికార్డులను పరిశీలించారు. అన్ని రికార్డులను జమ్మలమడుగు డిఎల్‌పిఒ కార్యాలయానికి తీసుకెళుతున్నామని అధికారులు తెలిపారు. ఇంకా కొన్ని రికార్డులను పరిశీలించాల్సి ఉందన్నారు. త్వరలో పూర్తి రికార్డులను పరిశీలించి, విచారించి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఇఒ వెంకటసుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ట్రాక్టర్, ట్యాంకర్ల దొంగ అరెస్టు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలో ఇటీవల చోరీకి గురైన ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ల దొంగను అరెస్టు చేసి, అతని వద్ద నుంచి రూ.11.50 లక్షలు విలువైన వాటిని స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సిఐ వెంకటరమణ, ఎస్ఐ తులసి నాగప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అంకాలమ్మగూడూరులో ట్రాకర్, ట్రాలీ చోరీకి గురైనట్లు కటికరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు చేశారన్నారు. ఆ మేరకు గత నెలలో కేసు నమోదు చేశామన్నారు. ఈ కేసులో దొంగతనం చేసిన ఎర్రగుడి బాబాను అరెస్టు చేశామన్నారు. ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు పులివెందుల డిఎస్‌పి మురళీ నాయక్ నేతృత్వంలో సింహాద్రిపురం, లింగాల ఎస్ఐలు పి.తులసీనాగప్రసాద్, మధుసూదన్‌రావు హిమకుంట్ల క్రాస్ వద్ద (పులివెందుల–తాడిపత్రి మెయిన్ రోడ్డు) నిందితుడ్ని అరెస్టు చేశామన్నారు. అతని నుంచి ఒక ట్రాక్టర్, మూడు ట్రాలీలు, ఒక ట్యాంకర్ స్వాధీనం చేసుకున్నామన్నారు.

మాట్లాడుతున్న రూరల్ సిఐ వెంకటరమణ

పైసలిస్తేనే నీళ్లు ఇస్తారట..!

కందిపప్పు ఇవ్వకుండా ఇచ్చినట్లు రాతలు - ఓపిక నశించే రోడ్డు ఎక్కాం : ప్రజలు

రోడ్డుపై బైఠాయించిన సుంకులమ్మపేట గ్రామస్తులు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పైసలిస్తేనే నీళ్లు ఇస్తామని, రేషన్ షాపులో కందిపప్పు ఇవ్వ కుండా ఇచ్చినట్లు రాస్తున్నారని సుంకులమ్మపేట గ్రామస్తులు రోడ్డెక్కారు. కూలికిపోతే కుండ కాలాలి.. లేకపోతే ఎండాలి అనే పరిస్థితి మాది.. ఓపిక నశించే రోడ్డు ఎక్కామని ఆందోళనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లపరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని సుంకులమ్మపేట సమస్యలపై ఆ గ్రామ ప్రజలు గురువారం రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ముదిగుబ్బ, పులివెందుల వెళ్లే రహదారిలో భారీగా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ సమస్య తలెత్తింది. గ్రామంలో 100 కుటుంబాలుపైగా ఉన్నాయని, తమకు నీళ్లు, రేషన్ సరిగా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై అధికారులకు పలుమార్లు చెప్పినా ప్రయోజనం లేదన్నారు. నీళ్లు ఇవ్వాలంటే ఒక ఇంటికి ఏడాడికి రూ.1000 ఇవ్వాలని నీరు సరఫరా చేసే వ్యక్తులు డిమాండ్ చేస్తున్నారన్నారు. తాగునీటి కోసం ఉన్న బోరును వ్యవసాయనికి ఉపయోగించు కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారమయ్యే వరకూ రోడ్డుపై నుంచి లేచేది లేదని గ్రామ స్తులు భీష్మించుకుని కూర్చున్నారు.

నీటి సమస్య లేకుండా చూస్తాం : ఎంపిడిఒ

నీటి సమస్య లేకుండా చూస్తామని ఎంపిడిఒ రామాం జనేయరెడ్డి తెలిపారు. కొత్త మోటర్‌ను ఏర్పాటు చేసి భవిష్యత్తులో నీటి సమస్య రాకుండా చేస్తామని చెప్పడంతో సుంకులమ్మపేట గ్రామస్తులు ధర్నా విరమించుకున్నారు. రేషన్ బియ్యం కూడా తక్షణమే ఇస్తామని ఆర్ఐ షేక్షావల్లి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామస్తులు ధర్నా విరమిం చుకున్నారు. ఎస్ఐ విష్ణు నారాయణ ట్రాఫిక్‌ను క్లియర్ చేయించారు.

న్యాయం చేయాలని మృతదేహంతో ఆందోళన

ప్రజాశక్తి - చాపాడు

తన భర్త మృతిపై అనుమానాలు ఉన్నాయని, తగు న్యాయం చేయాలని నక్కలదిన్నె గ్రామంలో భర్త మృతదేహంతో అతని భార్య ఆందోళన చేసిన సంఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. నక్కలదిన్నె గ్రామంలో బుధవారం పంట పొలాల బావిలో పడి వెంకటయ్య (35) మృతి చెందిన సంఘటన తెలిసిందే. వెంకటయ్య భార్య యశోద, వారి బంధువులు మృతదేహంతో అదే గ్రామానికి చెందిన ప్రసాద్ ఇంటి వద్ద ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న ఎస్ఐ చిన్న పెద్దయ్య సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు నచ్చజెప్పారు. వెంకటయ్య మృతిపై కేసు నమోదు చేశామని, పోస్టుమార్టంలో పూర్తి నిజాలు వెలుగులోకి వస్తాయని, అంతవరకు వేచి ఉండాలని ఆయన కోరారు. వెంకటయ్య కొన్నేళ్లుగా ప్రసాద్ వద్ద వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.

ఏర్పాటైన బిసి వెల్ఫేర్ నూతన కమిటీ సభ్యులు

సిబ్బందిని రెగ్యులర్ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

పట్టణంలోని బిసి వెల్ఫేర్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని సిఐటియు సీనియర్ నాయకులు జి.ఏసుదాసు కోరారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో గురువారం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెగ్యులర్ చేయాలని, వేతనాలు పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. వారి సమస్యలను పరిష్కరించి, వారికి వచ్చే జీతాలను పెండింగ్ లేకుండా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఆప్కాస్‌ను రద్దు చేయాలని అనేక దఫాలుగా ఉద్యమాలు చేశామన్నారు. పట్టణంలో బిసి వెల్ఫేర్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది కన్వీనర్ కమిటీ వేశామన్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎ.వినయ్‌కుమార్, కన్వీనర్‌గా సి.చెంద్రరాయుడు, కో–కన్వీనర్ ఎల్.ఓబులేష్, కన్వీనింగ్ సభ్యురాలు డి.రామలక్ష్మమ్మ, సభ్యులు కె.సుజాత, డి.రామలక్ష్మమ్మ, బి.మునెమ్మ జె.హెక్సిబా, ఎం.కృష్ణయ్య, సి.చంద్రశేఖర్, ఎ.గంగాదేవి, సి.చెన్నమ్మ, నాగేశ్వరరావు, తుల్కా రాముడు, హిమంబిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సిఐటియు నాయకులు శేఖర్, నాగన్న పాల్గొన్నారు.

ఆధిపత్య పోరుతో అధికారులకు తప్పని తిప్పలు

ప్రజాశక్తి - వేంపల్లె

వర్గ పోరుతో మండలంలోని అధికారులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలో టిడిపిలో ఆధిపత్య పోరు ఎక్కువ కావడంతో అధికారులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ కార్యాలయంలో బీటెక్ రవి వర్గానికి సంబంధించి 13 మంది వ్యక్తులకు ఔట్ సోర్సింగ్ పద్ధతిన ఉద్యోగాలు వేసుకోవాలని కోరగా.. మరో వర్గం ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి తమకు సంబంధించి తొమ్మిది మంది వ్యక్తుల జాబితా పంపారు. ఇందుకు ఇఒ సహకరించలేదని ఆయనపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలిసింది. అయితే కలెక్టర్ అప్రూవల్ చేసినంతవరకు ఎవరిని కూడా కాంట్రాక్టు పద్ధతిన ఉద్యోగాలు వేసుకోలేని పరిస్థితి ఉంది. రెండు వర్గాలు పోటీ పడడంతో అధికారులపై ఒత్తిడి పెరుగుతోంది. ఒక వర్గానికి చేస్తే మరో వర్గం ఇలా అవినీతి ఆరోపణలు అంటగట్టడం పరిపాటిగా మారుతోంది. ఈ నేపథ్యంలో మండలంలోని అధికారులు ఏం చేయాలో తెలియక దిక్కుతోచని పరిస్థితుల్లో తలలు పట్టుకుంటున్నారు.

పెన్షన్ అర్హతపై పరిశీలన

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలో రూ.15 వేలు పెన్షన్ పొందుతున్న లబ్ధిదారుల అర్హతను పరిశీలించేందుకు శుక్ర, శనివారాల్లో ప్రత్యేక బృందం వస్తున్నట్లు ఎంపిడిఒ కృష్ణమూర్తి తెలిపారు. ఆ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలో 35 మంది నరాల బలహీనత, పక్షవాతం కారణంగా పెన్షన్ పొందుతున్నారన్నారు. వీరి పరిశీలనకు ప్రభుత్వం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిందన్నారు. వీరి పరిశీలనలో పెన్షన్‌కు అర్హత ఉందా లేదా అనేది గుర్తించనున్నట్లు తెలిపారు. పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులు తప్పకుండా అందుబాటులో ఉండాలని ఎంపిడిఒ కోరారు.

విత్తనశుద్ధి లాభదాయకం

ప్రజాశక్తి - చాపాడు

ఆరుతడి పంటలు సాగు చేసే రైతులు విత్తనశుద్ధి చేయడం వల్ల లాభదాయకమని ఎఒ మ్యాగీ సూచించారు. మండలంలోని బద్రిపల్లి, నెర్రవాడ గ్రామాల్లో గురువారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీ సీజన్‌లో కొంతమంది రైతులు వరి పంటను సాగు చేస్తున్నారని, మరికొందరు ఆరుతడి పంటలు వేస్తున్నారన్నారు. ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని ఆమె సూచిం చారు. విత్తన కొనుగోలు సమయంలో వ్యాపారుల నుంచి బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో విఎఎ సురేష్, రైతులు పాల్గొన్నారు.

వరిలో కాలిబాటలు తప్పనిసరి

ప్రజాశక్తి - చక్రాయపేట

రబీ సీజన్‌లో వరి సాగు చేసే ప్రతి రైతు తమ పొలంలో తప్పక తూర్పు–పడమర దిశలో రెండు బార్లకు ఒక చోట కాలి బాటలు తీయడం తప్పనిసరి అని ఎఒ నవంత్‌బాబు సూచించారు. కుమారకాలవ ప్రాంతంలో గురువారం ఆయన వరి పంటను పరిశీలించారు. బాటలు వదలడం ద్వారా మొక్కకు గాలి, వెలుతురు పుష్కలంగా అందు తాయన్నారు. చీడపీడల నుండి మొక్క తనకు తానుగా కాపాడుకుంటుందని, మంచి దిగుబడిని వస్తుందని ఆయన రైతులకు వివరించారు.

ఎస్ఐపై చర్యలకు ఎస్‌పికి వినతి

ప్రజాశక్తి - చాపాడు(మైదుకూరు)

చాపాడు ఎస్ఐ చిన్న పెద్దయ్యపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని టిజెఎఫ్(తెలుగు జర్నలిస్టు ఫోరం) నాయకులు ఎస్‌పి విద్యాసాగర్ నాయుడును కోరారు. మైదుకూరు డిఎస్‌పి కార్యాలయం వద్ద గురువారం జర్నలిస్టులు ఎస్‌పిని కలిసి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ఎస్ఐ తన బాధ్యత మరిచి 1టివి విలేకరి జెబీవుల్లాపై విచక్షణారహితంగా దాడి చేశారని ఆరోపించారు. సమాచారమిచ్చిన విలేకరిపైనే విచక్షణా రహితంగా దాడి చేసి అసభ్య పదజాలంతో దూశించాడని ఫిర్యాదు చేశారు. అనంతరం ఎస్‌పి స్పందిస్తూ సంఘటనపై విచారించి చర్యలు తీసుకుంటామని జర్నలిస్టు నాయకులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిజెఫ్ జిల్లా కన్వీనర్ శ్రీకాంత్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కో–కన్వీనర్ రామచంద్ర, గౌరవ సలహా దారులు సుధీర్ కుమార్, ప్రొద్దటూరు నియోజకవర్గం టిజెఫ్ అధ్యక్షుడు శ్రీధర్, గౌరవాధ్యక్షుడు రజాక్, ట్రెజరర్ పవన్, సహాయ కార్యదర్శి మహేష్ యాదవ్, సభ్యులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

నమ్మకాన్ని వమ్ము చేయను

- రజక సంఘం జిల్లా అధ్యక్షులు చైతన్యకుమార్

ప్రజాశక్తి - వేంపల్లె



తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని వేంపల్లెకు చెందిన కొండూరు చైతన్య కుమార్ పేర్కొన్నారు. ఆయనను అఖిల భారత రజక సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. స్థానిక రజక వీధికి చెందిన చైతన్యకుమార్ సేవలను గుర్తించి ఎబిఆర్ఎస్ జాతీయ కార్యాలయం నుంచి జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ గురువారం అధ్యక్షుడు మొగ్గ అనిల్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చైతన్యకుమార్ మాట్లాడుతూ జిల్లాలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిం చేందుకు తనవంతు పోరాటం చేస్తానని తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా తనను నియమించిన అఖిల భారత రజక సంఘం జాతీయ అధ్యక్షుడు మొగ్గ అనిల్‌కుమార్‌కు కృత జ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఉన్న రజకులందరిని కలుపుకొని ఒక తాటిపై నడిచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన రజకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

రాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No.:264/2019

బి. విజయభాస్కర్ రెడ్డి, 28/433,రామేశ్వరం, ప్రొద్దుటూరు. ...వాది

Vs

యన్.వెంకటేశ్వర్లు /ఓబుళ కొండన్న, పెద్దపసుపుల(వి), పెద్ద ముడియం (మం), కడప జిల్లా. ...ప్రతివాది

సమను

పై నెంబర్ దావాలో ప్రతివాది అయిన నీపైన డావా మొత్తం రాకోరి పై దావాను దాఖలు చేసియున్నారు. అట్టి దావాలో నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు నందు 28/1/2025 తేదిన ఉదయం 10.30లకు హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకోవలయును అట్లు లేనంతట పరోక్షంగా తీర్మానం చేయబడును.

జి.చంద్రశేఖరరెడ్డి
జి.నిర్మల దేవి
పి. మెహరాజ్
అడ్వకేట్స్, ప్రొద్దుటూరు.

మహారాజశ్రీ జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

ఓ.ఎస్.నెంబర్ : 35/2024

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, కొండాపురం రిప్రజెంటేడ్, బై, ది, మేనేజరు. ...వాది

వర్సెస్

1. కాకర్ల జయమ్మ, భర్త నాగ సుబ్బారెడ్డి, వయసు 49, కాపు, వ్యవసాయము, డోర్ నెంబర్ 4/88, సిఎంఆర్ కాలనీ, రైల్వే స్టేషన్ దగ్గర, కొండాపురం మరియు మండలము వైయస్సార్ కడప జిల్లా.
2. వల్లూరి చిన్న కొండారెడ్డి, తండ్రి చెన్నారెడ్డి, వయసు 51సం.లు, కాపు, వ్యవసాయము, డోర్ నెంబర్ 4/88, సిఎంఆర్ కాలనీ, రైల్వే స్టేషన్ దగ్గర, కొండాపురం గ్రామము మరియు మండలము వైయస్సార్ కడప జిల్లా.

...ప్రతివాదులు

దావా సమను

వాది, దావా బాకీ మొత్తం రాబట్టుకొనుటకు పై కోర్టులో ప్రతివాదులు అయిన మీ ఇద్దరి పైన దావా దాఖలు చేసియు న్నాడు. మీకేమైనా ఆక్షేపనలు ఉన్న ఎడల 29.1. 2025వ తేదీన స్వయముగా గాని లేక మీ అడ్వకేట్ ద్వారా కానీ తెలు పుకొనవచ్చును. లేనంతట పరోక్షములో విచారించబడును.

వాయిదా తేదీ. 29.01.2025

సి సుబ్బారెడ్డి
వాది తరపు న్యాయవాది
జమ్మలమడుగు.

IN THE COURT OF HON' BLE III ADDL. JUNIOR CIVIL JUDGE, KADAPA

E.P.No. 308/2023

O.S.No. 568/2021

Kundla Siva Narayana Reddy,S/o late Subba Reddy, D.No.1/1824, Apparao Buildings, Yerra mukkaPalli Village, Kadapa City.

...Petitioner/D.Hr.

And

4) G. Sumathi, W/o late G. Chakaravarthi, D.No. 86/242-2, Sivananda Puram Colony, Kadapa City.
5) Gajjala Tulasamma, W/o Gajjala Rami Reddy, D.No.5/81, Palur Village Peddamudiam Mandal, Kadapa.

... Respondets/J.Dr.

నోటీసు

పై E.P.లో Decree Holder E.P. షెడ్యూల్ ఆస్థిలోని అక్రమ కట్టడాలు తొలగించి స్వాధీన పరు చుకొనుటకు పై కనపర్చిన కోర్టులో E.P.ని దాఖలు చేసియున్నాడు. సదరు E.P. J.Dr No. 4 & 5 అయిన మీ హాజరు కొరకు 30/01/2025 ఉదయం10:30 కోర్టువారు వాయిదావేసి ఉన్నారు. కావున మీరు పై కనపరిచిన కోర్టులో సదరు తేదీన హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానించబడును.

SCHEDULE

The Vacant site situated YSR District in Kadapa Corporation in Kadapa Registration and Sub-Registration District in Kadapa Mandal, Putlampalli Village in Sy.No.49/2 to an extent of Ac.0.03 cents Plot No.1 bounded as follows:
East : Rastha, West : Site belongs to Sivanadapu ram Society, North : Site belongs to C. Rama Kris hna Reddy, South : House of C. Yangama Raju, Within the above said boundaries with all ease-mentary rights.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

జి. జ్ఞానప్రసాద్
ఆర్. కేళీక్రిష్ణ
అడ్వకేట్స్, కడప.

తులసిరెడ్డిని సన్మానిస్తున్న సభ్యులు

తులసిరెడ్డికి సన్మానం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందులకు చెందిన శ్రీమద్ భగవద్గీత ధర్మ ప్రచార సమితి వారు గురువారం భాగవత సప్తాహం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి మాట్లాడుతూ ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడన్నారు. ఈ పరిస్థితిలో భాగవత సప్తాహం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానవునికి ప్రశాంతతను కలిగిస్తాయన్నారు. కార్యక్రమంలో పుల్లారెడ్డి, రాఘవరెడ్డి, ఆంజనేయులు, లక్ష్మీ నారాయణ, రామిరెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, ఉత్తన్న, రమణ, వెంకటేష్ పాల్గొన్నారు.

రెడ్డెప్పరెడ్డి మృతికి నివాళి

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలోని నారాయణ విద్యా సంస్థల కరస్పాండెంట్ కొట్టే నారా యణరెడ్డి తండ్రి కొట్టే నడిపి రెడ్డప్పరెడ్డి మృతికి గురువారం పిసిసి అధికార ప్రతి నిధి ఎన్.తులసిరెడ్డి నివాళులర్పించారు. ఆయన భౌతికకాయాన్ని సంద ర్శిం చారు. నారాయణరెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సాను భూ తి తెలిపారు. కాంగ్రెస్ నేతలు ఉత్తన్న, అమర్నాథ్‌రెడ్డి, రమణ ఉన్నారు.

తాగుబోతు, జూదగాళ్ల పండుగలా సంక్రాంతి

పల్లెల్లో ప్రజలు సంతోషంగా జరుపుకోవాల్సిన సంక్రాంతి పండుగ చంద్రబాబు పాలనలో జూదగాళ్లు, తాగుబోతు, పందెం రాయుళ్ల పండుగగా తయారుకావడం దురదృష్టకరమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొ న్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా కోడిపందేలు ఆడేవారని, ఈ సారి ప్రతి జిల్లాలో దాదాపు అన్ని మండలాల్లో కోడిపందేలు (బరులు) ఏర్పాటు చేశారని విమ ర్శించారు. బరుల వద్ద మద్యం ఏరులై పారిందన్నారు. బార్లు, బెల్టుషాపులు వెలి శాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల అశ్లీల నృత్య ప్రదర్శనలు చేశా న్నారు. గతంలో గుడివాడ క్యాసినో గురించి విన్నామని, ఈ సారి అనేక చోట్ల క్యాసినోలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బరులు టిడిపి కూటమి నాయకుల ఆదాయ వనరుగా మారిందన్నారు. ఇదేనా చంద్రబాబు ఆశించిన స్వర్ణాంధ్ర అని తులసిరెడ్డి ప్రశ్నించారు. ఇదేనా వికసిత ఆంధ్ర అన్నారు. ఇదేనా ఆరోగ్య, ఆనంద, సంపద ఆంధ్ర అని ఎద్దేవా చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయన్నారు. ఇలాగే కొనసాగితే అరాచక, ఆటవిక ఆంధ్రప్రదేశ్ అవుతుందని ఆయన పేర్కొన్నారు.

రైతుల సమస్యలపై చర్చించండి

ప్రజాశక్తి - వేంపల్లె

మంత్రివర్గ సమావేశంలోనైనా ప్రకృతి వైపరీత్యాలతో పంట దిగుబడి రాక నష్టపోయిన రైతు సమస్యలపై చర్చించి, ఆదుకోవాలని కాంగ్రెస్‌పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి బాలం సుబ్బరాయుడు ఒక ప్రకటనలో కోరారు. అప్పుల వల్ల మరణించిన రైతుల బాధలపై చర్చించాలన్నారు. గత సంవత్సరం జూన్ నుండి అక్టోబర్ వరకు అనావృష్టి వల్ల నష్టపోయిన రైతులను పట్టించుకునే నాధుడేలేరన్నారు. అతివృష్టి వల్ల పంట పూత, పిందె దశలో రైతు పంట నష్టపోయాడని పేర్కొన్నారు.

చౌకదుకాణ అభ్యర్థులకు నేడు రాత పరీక్ష

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలో ఖాళీగా ఉన్న రేషన్ దుకాణలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం రాత పరీక్ష నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ నాగేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీహరిబాబు తెలిపారు. ఆ మేరకు గురువారం వారు మాట్లాడుతూ రాత పరీక్ష పులివెందులలోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాల(అహోబిలపురం)లో ఉదయం 10.30గంటలకు ప్రారంభమవుతుం దన్నారు. మండలంలోని పైడిపాలెం, నంద్యాలపల్లె, వై.కొత్తపల్లె రేషన్ దుకా ణాలకు ఎవరూ దరఖాస్తు చేయలేదన్నారు. బలపనూరు, బిదినంచర్ల, బి.చెర్లో పల్లె దుకాణాలకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ సరైన రికార్డులు జత చేయక పోవడంతో దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని తెలిపారు. మిగి లిన గుర జాల(33) దుకాణానికి ఏడు, గురజాల(17)కు ఒకటి, కసునూరు, సింహా ద్రిపురం, లోమడ దుకాణాలకు ఒకొక్కటి చొప్పున దరఖాస్తులు వచ్చాయన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా రాత పరీక్షకు రావాల్సి ఉంటుందని వారు తెలిపారు.

మహీంద్రా హోమ్ ఫైనాన్స్

కార్పొరేట్ ఆఫీస్: మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

బ్రాంచి ఆఫీసు: మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.18/360, మొదటి అంతస్థు, డిసి రోడ్డు, HDFC బ్యాంక్ పైన, వైయస్ఆర్ కడప-516001, ఆంధ్రప్రదేశ్. ఫోన్: 08562-244779, 645589

స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002 పరిధిలో ఈ క్రింది సంతకందారు మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి MRHFL గా పరిగణించునది), కార్పొరేట్ ఆఫీస్ యూనిట్ నెం:203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్ రోడ్, కుర్లా (పశ్చిమ) ముంబై-400 070, మహారాష్ట్ర, ఇండియా వద్ద మరియు రీజనల్ ఆఫీస్: H.No.54-15-1/2D, 4వ అంతస్థు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008 వద్ద కలిగియున్న సంస్థ అధీకృత అధికారిగా మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 3వ రూలుతో కూడిన సదరు చట్టం 13(12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో ఈ క్రింది ప్రతి ఖాతాకు ఎదురుగా సూచించిన మొత్తమును చెల్లించవలసినదిగా సంబంధిత రుణగ్రహీత/లును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీలలో డిమాండ్ నోటీసు/లు జారీ చేసినారు. రుణగ్రహీత/లు సదరు మొత్తమును తిరిగి చెల్లింపు చేయుటలో విఫలమైనారు. కనుక రుణగ్రహీత/లుకు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సదరు చెప్పిన నియమావళి యొక్క రూలు 8 తో కూడిన సదరు చట్టం 13 (4) విభాగం పరిధిలో అతనికి / ఆమెకు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తి / ఆస్తులను క్రింది సంతకందారు ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీన స్వాధీన పరచుకొనినారు. రుణగ్రహీత / లుకు ప్రత్యేకంగాను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు ఏవైనను మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి లోను అగ్రిమెంటు ప్రకారం చెల్లించవలసిన మొత్తము మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సదరు చట్టం 13వ విభాగం (8)వ ఉప-విభాగం నియమావళి పరిధిలో తగిన సమయం లభించునని రుణగ్రహీతలకు సూచించటమైనది.

స్థిరాస్తి వివరములు

వ.నెం.1, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESKAD00977874/1248475, **రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** శ్రీ సంబతురు బాబు, తండ్రి: గంగయ్య & సర్వే నెం.404/11ఎ1, సమీప డోర్ నెం.1/153, గిడ్డంగివీధి, కమలాపురం, కడప, ఎ.పి-516289 / శ్రీమతి సంబతురు వెంకట లక్ష్మీ, భర్త: బాబు, సర్వే నెం.404/11ఎ1, సమీప డోర్ నెం.1/153, గిడ్డంగివీధి, కమలాపురం, కడప, ఎ.పి-516289. **హామీదారు పేరు మరియు చిరునామా:** శ్రీ మూతుకూర్ రవి, తండ్రి: తిరుపాలయ్య, సర్వే నెం.404/11ఎ1, సమీప డోర్ నెం.1/154, గిడ్డంగివీధి, కమలాపురం, కడప, ఎ.పి-516289. **డిమాండ్ నోటీసు తేది:** 20-10-2023, **డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం:** రూ.1,23,868/- (ఒక లక్ష ఇరవైమూడువేల ఎనిమిదివందల అరవైఎనిమిది రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**11-01-2025, **స్థిరాస్తి వివరములు:** ఎపి, కడప, కమలాపురం, గిడ్డంగివీధి, సమీప డోర్ నెం.1/153, సర్వే నెం.404/11ఎ1 లోని 55 చ॥అడుగుల ఆస్థికి హద్దులు: ఉత్తరం: బి. లక్ష్మయ్య గారి ఇల్లు, దక్షిణం: యస్. చిన్నోడు గారి ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: కె. ఎరికలయ్య గారి ఇల్లు.

వ.నెం.2, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESKAD01007820/1296389, **రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** శ్రీ దేగురు బాయన్న, తండ్రి: గంగయ్య & సర్వే నెం.234, సమీప డోర్ నెం.2-100, మిడుతూరు, ఖాజీపేట, కడప, ఎ.పి-516203 / శ్రీమతి దేగురు లక్ష్మీదేవి, భర్త: బాయన్న, సర్వే నెం.234, సమీప డోర్ నెం.2-100, మిడుతూరు, ఖాజీపేట, కడప, ఎ.పి-516203. **హామీదారు పేరు మరియు చిరునామా:** శ్రీ తప్పెట సుబ్బారావు, తండ్రి: ఒబులేసు, డోర్ నెం.4/6, మిడుతూరు, ఖాజీపేట, కడప, ఎ.పి-516203. **డిమాండ్ నోటీసు తేది:** 20-10-2023, **డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం:** రూ.1,04,421/- (ఒక లక్ష నాలుగువేల నాలుగువందల ఇరవైఒక్క రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**11-01-2025, **స్థిరాస్తి వివరములు:** ఎపి, కడప, ఖాజీపేట, మిడుతూరు, సమీప డోర్ నెం.2-100, సర్వే నెం.234 లోని 109 చ॥అడుగుల ఆస్థికి హద్దులు: ఉత్తరం: బాయన్న గారి ఇల్లు, దక్షిణం: వెంకయ్య గారి స్థలం, తూర్పు: రోడ్డు, పడమర: డి. నరసింహ గారి ఇల్లు.

వ.నెం.3, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESKAD01015534/1306641, **రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** శ్రీ సోమల మనినాధరెడ్డి, తండ్రి: మధుసూదన్ & సర్వే నెం.234, సమీప డోర్ నెం.1, కొత్త సన్నపల్లి, మిడుతూరు, ఖాజీపేట, కడప, ఎ.పి-516203 / శ్రీమతి సోమల కేశమ్మ, భర్త: మధుసూదన్‌రెడ్డి, సర్వే నెం.234, సమీప డోర్ నెం.1, కొత్త సన్నపల్లి, మిడుతూరు, ఖాజీపేట, కడప, ఎ.పి-516203. **హామీదారు పేరు మరియు చిరునామా:** శ్రీ తుమ్మలూరు రవీంద్రరెడ్డి, తండ్రి: వీరగణపతి, సమీప డోర్ నెం.1/121, సన్నపల్లి, మిడుతూరు, ఖాజీపేట, కడప, ఎ.పి-516203. **డిమాండ్ నోటీసు తేది:** 11-09-2022, **డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం:** రూ.2,24,308/- (రెండులక్షల ఇరవైనాలుగువేల మూడువందల ఎనిమిది రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**11-01-2025, **స్థిరాస్తి వివరములు:** ఎపి, కడప, ఖాజీపేట, మిడుతూరు, కొత్త సన్నపల్లి, సమీప డోర్ నెం.1, సర్వే నెం.234 లోని 99 చ॥అడుగుల ఆస్థికి హద్దులు: ఉత్తరం: వీరారెడ్డి గారి ఇల్లు, దక్షిణం: వెంకట సుబ్బారెడ్డి గారి ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు.

వ.నెం.4, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESKAD01103556/1471270, **రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** శ్రీ దొడ్లవండ్ల సుబ్బారాయుడు, తండ్రి: చిన్నప్ప & సర్వే నెం.234, సమీప డోర్ నెం.4/23, మిడుతూరు, ఖాజీపేట, కడప, ఎ.పి-516203 / శ్రీమతి దొడ్లవండ్ల లక్ష్మీదేవి, భర్త: సుబ్బారాయుడు, సర్వే నెం.234, సమీప డోర్ నెం.4/23, మిడుతూరు, ఖాజీపేట, కడప, ఎ.పి-516203. **హామీదారు పేరు మరియు చిరునామా:** శ్రీ చిప్పలి బద్రి, తండ్రి: వెంకటేషు, డోర్ నెం.4/23-ఎ, మిడుతూరు, ఖాజీపేట, కడప, ఎ.పి-516203. **డిమాండ్ నోటీసు తేది:** 20-10-2023, **డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం:** రూ.1,71,188/- (ఒక లక్ష డెబ్బైఒక్కవెయ్యి నూట ఎనభైఎనిమిది రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**11-01-2025, **స్థిరాస్తి వివరములు:** ఎపి, కడప, ఖాజీపేట, మిడుతూరు, సమీప డోర్ నెం.4/23, సర్వే నెం.234 లోని 73 చ॥అడుగుల ఆస్థికి హద్దులు: ఉత్తరం: గంగులయ్య గారి స్థలం, దక్షిణం: ఆరోగ్యం గారి ఇల్లు, తూర్పు: మహేష్ గారి ఇల్లు, పడమర: రాస్తా.

వ.నెం.5, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESKAD01013622/1306001, **రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** శ్రీ అల్లూరు విజయ్ కుమార్, తండ్రి: అచ్చిన్నయ్య & సర్వే నెం.234, సమీప డోర్ నెం.3/1, మిడుతూరు, ఖాజీపేట, కడప, ఎ.పి-516203 / శ్రీమతి అల్లూరు ప్రసన్న, భర్త: విజయ్ కుమార్, సర్వే నెం.234, సమీప డోర్ నెం.3/1, మిడుతూరు, ఖాజీపేట, కడప, ఎ.పి-516203. **హామీదారు పేరు మరియు చిరునామా:** శ్రీ చక్రకొల్ల సుధీర్, తండ్రి: మనోహర్, డోర్ నెం.3/2, మిడుతూరు, ఖాజీపేట, కడప, ఎ.పి-516203. **డిమాండ్ నోటీసు తేది:** 15-11-2022, **డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం:** రూ.1,36,709/- (ఒక లక్ష ముప్పైఆరువేల ఏడువందల తొమ్మిది రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**11-01-2025, **స్థిరాస్తి వివరములు:** ఎపి, కడప, ఖాజీపేట, మిడుతూరు, సమీప డోర్ నెం.3/1, సర్వే నెం.234 లోని 97 చ॥అడుగుల ఆస్థికి హద్దులు: ఉత్తరం: చర్చికి చెందిన స్థలం, దక్షిణం: రోడ్డు, తూర్పు: వి. చిన్నయ్య గారి స్థలం, పడమర: రోడ్డు.

వ.నెం.6, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESKAD01047447/1354678, **రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:-** శ్రీ చిప్పల్లి రామమోహన్, తండ్రి: కృష్ణయ్య & సర్వే నెం.404/11ఎ1, సమీప డోర్ నెం.1/185, మెయిన్ రోడ్ దగ్గర, గిడ్డంగివీధి, కమలాపురం, కడప, ఎ.పి-516289 / శ్రీమతి చిప్పల్లి అరుణ కుమారి, భర్త: రామమోహన్, సర్వే నెం.404/11ఎ1, సమీప డోర్ నెం.1/185, మెయిన్ రోడ్ దగ్గర, గిడ్డంగివీధి, కమలాపురం, కడప, ఎ.పి-516289. **హామీదారు పేరు మరియు చిరునామా:** శ్రీ దిబ్బగండ్ల సాగర్, తండ్రి: రవీంద్ర, హౌస్ నెం.1/118, మెయిన్ రోడ్ దగ్గర, గిడ్డంగివీధి, కమలాపురం, కడప, ఎ.పి-516289. **డిమాండ్ నోటీసు తేది:** 11-09-2022, **డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం:** రూ.1,54,359/- (ఒక లక్ష యాభైనాలుగువేల మూడువందల యాభైతొమ్మిది రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**11-01-2025, **స్థిరాస్తి వివరములు:** ఎపి, కడప, కమలాపురం, గిడ్డంగివీధి, మెయిన్ రోడ్ దగ్గర, సమీప డోర్ నెం.1/185, సర్వే నెం.404/11ఎ1 లోని 59 చ॥అడుగుల ఆస్థికి హద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: రోడ్డు, తూర్పు: సి. సుబ్బన్న గారి ఇల్లు, పడమర: డి. నారాయణ గారి స్థలం.

స్థలం: కడప
తేది: 11-01-2025

సం/- అధీకృత అధికారి
M/s. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్